**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 24.03.2024** **సమయం: 07.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. భూటాన్ దేశం ఎల్లప్పుడూ భారత్ కు నమ్మకమైన మిత్రునిగా ఉంటుందని, ఆ దేశ నాయకత్వంతో జరిపిన చర్చలు ఇరుదేశాల సంబంధ బాంధవ్యాలను మరింత ధృడపరచాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. అరుణాచల్ ప్రదేశ్ అంశంపై చైనా చేస్తున్న వాదన హాస్యాస్పదంగా ఉందని, అరుణాచల్ ప్రదేశ్ భారత్ లో అంతర్భాగం అని విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు.
3. వేసవి లో ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖ రాసింది.
4. నిన్న రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ 4 పరుగుల తేడాతో సన్ రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించింది.

..........................................................................

**RUSSIA DEATH TOLL**

రష్యాలోని క్రోకస్ సిటీ హాల్ వద్ద జరిగిన తీవ్రవాద దాడిలో మరణించిన వారి సంఖ్య 133కి చేరుకుంది. సెర్చ్ ఆపరేషన్ జరుగుతోందని, కచేరీ హాల్ నుండి శిధిలాలను తొలగిస్తున్నట్లు రష్యన్ ఇన్వెస్టిగేటివ్ కమిటీని నివేదించింది. 147 మంది గాయపడ్డారని రష్యా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. నలుగురు ముష్కరులతో పాటు 11 మందిని నిన్న అరెస్టు చేసినట్లు రష్యా తెలిపింది. క్రోకస్ సిటీ హాల్‌పై దాడిని జరిపినట్లు ఇస్లామిక్ స్టేట్ అనుబంధ ఇస్లామిక్ స్టేట్

- ఖొరాసన్ ప్రావిన్స్ (ISIS-K) ప్రకటించుకుంది, అయితే దాడి చేసిన వారికి ఉక్రెయిన్‌తో సంబంధాలు ఉన్నాయని, పొరుగు దేశానికి వెళ్లిపోతున్నారని రష్యా భద్రతా సంస్థ పేర్కొంది. ఉక్రెయిన్ ప్రమేయం ఉందన్న ఆరోపణలు అసంబద్ధమని ఉక్రెయిన్ పేర్కొంది. ISIS-K దాడి జరిపామని చేసిన ప్రకటన నమ్మదగినదని, ఉక్రెయిన్ దాడులకు బాధ్యత వహించదని తాము విశ్వసిస్తున్నట్లు US తెలిపింది.

**NSD**

**PUNJAB-SPURIOUS LIQUOR DEATH TOLL**

పంజాబ్ - సంగ్రూర్ జిల్లాలోని పలు గ్రామాలలో కల్తీ మద్యం సేవించడం వల్ల మరణించిన వారి సంఖ్య ఇరవై ఒకటికి పెరిగింది, అలాగే ఇరవై మందికి పైగా ప్రజలు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు, వారిలో కొందరి పరిస్థితి క్లిష్టంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి, డీజీపీ నుంచి నివేదిక కోరింది. ఘటన పట్ల దర్యాప్తు చేసేందుకు నలుగురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (SIT) రాష్ట్ర పోలీసుశాఖ ఏర్పాటు చేసింది. ఇందుకు సంబంధించి పోలీసులు మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, ఎనిమిది మందిని అరెస్టు చేశారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సాయంగానీ, మరే ఇతర సహాయాన్నిగానీ ప్రకటించలేదు.

**NSD**

**NEW NT IPL**

నిన్న రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ 4 పరుగుల తేడాతో సన్ రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించింది. 209 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. అంతకుముందు చండీగఢ్‌లో జరిగిన తొలిమ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ నాలుగువికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ ను ఓడించింది. ఈ రోజు

మధ్యాహ్నం 3.30 గంటలకు జైపూర్‌లో లక్నో సూపర్ జెయింట్‌తో రాజస్థాన్ రాయల్స్, రాత్రి 7.30 గంటలకు అహ్మదాబాద్‌లో ముంబై ఇండియన్స్‌తో గుజరాత్ టైటాన్స్ తలపడతాయి.

**NSD**

**J&K-TERROR MODULE**

నిషేధిత ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మొహమ్మద్ (J E M)తో సంబంధం ఉన్న నలుగురు ఉగ్రవాద సహచరులను భద్రతా బలగాలు నిన్న జమ్మూ కశ్మీర్ లో  అరెస్టు చేసాయి. నిర్దిష్ట సమాచారం ఆధారంగా, నౌగామ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కెనిహమా ప్రాంతంలో శ్రీనగర్ పోలీసులు, 50 రాష్ట్రీయ రైఫిల్స్, శీఘ్ర స్పందన దళం, 29వ బెటాలియన్ సిఆర్‌పిఎఫ్‌లతో కూడిన ఉమ్మడి మొబైల్ వెహికల్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీల సమయంలో ఒక వాహనాన్ని అడ్డగించి, నలుగురు తీవ్రవాద సహచరులను నిన్న సాయంత్రం పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 3 మ్యాగజైన్‌లతో కూడిన ఒక AK 56 రైఫిల్, 7.62 x 39 mm మ్యాగజైన్‌ల 75 రౌండ్లు, 2 మ్యాగజైన్‌లతో కూడిన ఒక గ్లోక్ పిస్టల్, 9 mm - 26 రౌండ్లు, 6 చైనీస్ గ్రెనేడ్‌లతో సహా మరిన్ని ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తులో, పట్టుబడిన వ్యక్తులు నిషేధిత ఉగ్రవాద సంస్థ J E Mతో సంబంధం కలిగి ఉన్నట్లు కనుగొన్నారు. నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో వారిపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

**NSD**

**JAISHANKAR SINGAPORE**

అరుణాచల్ ప్రదేశ్ అంశంపై చైనా చేస్తున్న వాదన హాస్యాస్పదంగా ఉందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. సింగపూర్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఏషియన్ స్టడీస్‌లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ ... అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో అంతర్భాగమని అన్నారు. ఈ విషయంలో భారతదేశం స్పష్టంగా ఉందని చెప్పారు. ఇది కొత్త సమస్య కాదని, చైనా ఇంతకుముందు ఇలాంటి వాదనలు చేసిందని పేర్కొన్నారు. పాకిస్థాన్

అంశంపై డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ...ప్రస్తుతం భారత్ ఉగ్రవాదాన్ని ఉపేక్షించేదని ఉద్ఘాటించారు. ఉగ్రవాదాన్ని ప్రధాన సాధనంగా ఉపయోగించుకుంటున్న పాకిస్తాన్ లాంటి పొరుగుదేశంతో వ్యవహరించడం సవాలుగా ఉందన్నారు. సింగపూర్ లో డాక్టర్ జైశంకర్ మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. నిన్న మధ్యాహ్నం ప్రముఖ సింగపూర్ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో సంభాషించారు.

**NSD**

**HYDERABAD-EARTH HOUR**

హైదరాబాద్‌లో చార్మినార్, గోల్కొండ కోట, సచివాలయం, అసెంబ్లీ, కేబుల్ బ్రిడ్జితో సహా ప్రముఖ స్మారక చిహ్నాల లైట్లను గంటపాటు ఆపి వేయడంతో నిన్న రాత్రి ఎర్త్ అవర్ ను పాటించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో రాత్రి 8.30 గంటల నుంచి ఒక గంటపాటు విద్యుత్ బల్బులను నిలిపివేసి ఈ ఎర్త్ అవర్‌ను పాటించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలన్న ఉద్దేశ్యంతో వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ సంస్థ WWF ప్రతి సంవత్సరం ఎర్త్ అవర్ ను నిర్వహిస్తుంది. వ్యక్తులు, గ్రుహ సముదాయాలు, వ్యాపార సంస్థలతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఒక గంట పాటు అనవసరమైన లైట్లు, ఎలక్ట్రికల్ ఉపకరణాలను స్విచ్ ఆఫ్ చేయాలని సంస్థ చేసిన విజ్ఞప్తి ప్రకారం ఎర్త్ అవర్ జరిగింది.

**NSD**

**HEALTH MINISTRY - HOSIPTAL FIRES**

వేసవి నెలల్లో ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖ రాసింది. వేసవి నెలల్లో ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ ఆసుపత్రిలో మంటలు ప్రధాన ముప్పుగా మారుతాయని ఆరోగ్య శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖలు, రాష్ట్ర విపత్తు నిర్వహణ అధికారులను తమ పరిధిలోని అన్ని గుర్తింపు పొందిన ఆసుపత్రులు, మంటలను

నివారించడానికి తక్షణ చర్యలు తీసుకునేలా సరైన సమన్వయం, సహకారంతో పని చేయాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించింది. అగ్నిమాపక పరికరాలు, హైడ్రెంట్లు, అలారంలు వంటి అగ్నిమాపక పరికరాలను ఆసుపత్రులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని పేర్కొంది. అగ్నిమాపక యంత్రాల గడువు తేదీలను తనిఖీ చేయడం, హైడ్రెంట్‌లు అందుబాటులో ఉంచుకోవడం, తగిన నీటి ఒత్తిడిని కలిగి ఉండేలా చూసుకోవడం, ఫైర్ అలారంలు సదుపాయం అంతటా పనిచేసేలా, ధ్వని వినపడేలా చేయడం చర్యలు తీసుకోవాలని కోరింది.

**NSD**

**EVE INDIA BHUTAN**

భూటాన్ నాయకత్వంతో జరిపిన చర్చలు ఇరుదేశాల సంబంధ బాంధవ్యాలను మరింత ధృడపరచాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్, భూటాన్ ప్రధానమంత్రి షెరింగ్ టోబ్‌గేను కలిసినందున తన భూటాన్ పర్యటన చాలా ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. భూటాన్‌లో రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్నారు. సామాజిక మాధ్యమ వేదికగా చేసిన పోస్ట్ లో తమ చర్చలు భారత్-భూటాన్ మధ్య స్నేహానికి మరింత బలం చేకూరుస్తాయని, తనకు ఆర్డర్ ఆఫ్ ద డ్రక్ గ్యాల్పోను కూడా ప్రదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భూటాన్ భారతదేశానికి ఎల్లప్పుడూ నమ్మకమైన మిత్రునిగా ఉంటుందని, అక్కడి ప్రజల ఆప్యాయత, ఆతిధ్యం మరువరానిదని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**NSD**

**NT BJP CEC MEETING**

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఆమోదం తెలిపేందుకు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం నిన్న న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితరులతో పాటు కమిటీ

సభ్యులు, రాష్ట్రాలకు చెందిన నాయకులు సమావేశానికి హాజరయ్యారు. మూడు గంటలకు పైగా అభ్యర్థుల పేర్లపై కమిటీ చర్చించింది.

**NSD**

**కాంగ్రెస్**

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రాయ్ ను ఆ పార్టీ వారణాశి నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై పోటీకి నిలిపింది.  మధ్యప్రదేశ్ లోని రాజ్ గఢ్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దిగ్విజయ్ సింగ్ పోటీ చేస్తున్నారు. లోక్ సభ ఎన్నికలలో పోటీ చేస్తున్న మరో 45 మంది అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ నిన్న ప్రకటించింది. మధ్యప్రదేశ్ లోని ఆమ్ రోహా నుంచి డ్యానేష్ ఆలీ, తమిళనాడులోని శివగంగ నుంచి కార్తీ చిదంబరం, విరుదానగర్ నుంచి మాణిక్యం ఠాగూర్ పోటీలో ఉన్నారు. అలాగే సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తొలి విడతగా 18 మంది అభ్యర్థులను ప్రకటించింది.

**NSD**

**S N DAS::KR TSP-II 23.03.2024**

**RUSSIA DEATH TOLL**

In Russia, death toll from the terrorist attack at the Crocus City Hall has climbed to 133. Quoting Russian Investigative Committee, state media TASS reported that search operation is underway and rubble was being removed from the concert hall. According to the Russian Health Ministry, 147 people were injured. Russia said it has arrested 11 people today along with the four gunmen.

The attack on the Crocus City Hall was claimed by Islamic State affiliate Islamic State - Khorasan Province (ISIS-K) but Russian security service has claimed that the attackers had links to Ukraine and were leaving for the neighbouring country. Ukraine said allegations of Ukrainian involvement are absurd. Meanwhile, US said that the claim by ISIS-K is credible and believes that Ukraine was not responsible for the attacks.

**<><>VARIOUS SOURCES/0130 HRS**

**KGS::MS SSP-I 23.03.2024**

**PUNJAB-SPURIOUS LIQUOR DEATH TOLL**

In Punjab, the death toll due to consumption of alleged spurious liquor in several villages of Sangrur district rose to twenty one while more than twenty persons are in hospitals, among them some are stated to be critical.

The Election Commission of India has sought a report from Chief Secretary and

DGP through Chief Electoral Officer of Punjab regarding the incident.

Meanwhile, in order to unearth the entire nexus, state police constituted a four-member Special Investigation Team (SIT) headed by ADGP Law and Order Gurinder Singh Dhillon to supervise the uncovering of the backward and forward linkages in a professional and scientific manner.

DIG Patiala Range Harcharan Singh Bhullar, SSP Sangrur Sartaj Chahal and Additional Commissioner (Excise) Naresh Dubey are its other members.

Three FIRs have been registered in this regard and police has arrested eight persons so far. But the state government has not announced any financial assistance or any other help for the affected families. **<><><>SHISHU SHARMA SHANTAL/JALANDHAR/MAIL/1936 HRS**

**S N DAS::KR TSP II 23.03.2024**

**NEW NT IPL**

In IPL Cricket, Kolkata Knight Riders defeated Sun Risers Hyderbad by 4 runs at the Eden Gardens in Kolkata tonight. Chasing target of 209 for victory, Sun Risers Hyderbad made 204 for 7 wickets in 20 overs. Earlier, put into bat, Kolkata Knight Riders scored 208 for 7 in stipulated 20 overs. Kolkata's Andre Russel scored unbeaten 64 runs off 25 balls while Heinrich Klaasen contributed 63 off 29 for Hyderabad. Harshit Rana picked up 3 wickets for Kolkata while T Natarajan took 3 wickets for Hyderabad. Andre Russel was adjudged player of the match.

Earlier in the first match of the day, Punjab Kings defeated Delhi Capitals by four wickets in Chandigarh. Chasing a target of 175 runs, Punjab Kings overhauled the target losing 6 wickets and 4 balls to spare. Sam Curran steered the chase with a solid innings of 63 runs off 47 balls.

**Tomorrow, Rajasthan Royals will take on Lucknow Super Giants in Jaipur at 3.30 pm while Gujarat Titans to face Mumbai Indians in Ahmedabad at 7.30 pm.**

**<><><>TV/NET/0005 HRS**

**S N DAS::KR TSP-I 23.03.2024**

**J&K-TERROR MODULE**

In Jammu and Kashmir, security forces today busted a major terror module linked with proscribed terror outfit Jaish-e-Mohammad (JeM) by arresting four terrorist associates in Srinagar.

Acting on specific information, a joint Mobile Vehicle Check Post comprising of Srinagar Police, 50 Rashtriya Rifles, Valley QRT and 29 Batallion CRPF was established in Kenihama area in the jurisdiction of Nowgam Police Station. During checking, a vehicle was intercepted by the joint party and four terror associates were apprehended last evening.

Incriminating materials, arms and ammunition including one AK 56 rifle with 3 Magazines, 75 rounds of 7.62 x 39 mm magazines, one Glock Pistol with 2 Magazines, 26 Rounds of 9 mm and 6 Chinese grenades were recovered from their possession. During preliminary investigation, it was found that the apprehended individuals were linked with the proscribed terror outfit JeM. Cases under relevant sections were

registered against them in Police Station Nowgam and further investigation is in progress. **<><><>SUNIL KOUL/SRINAGAR/MAIL/0315 HRS**

**KGS SSP I 23.3.24**

**JAISHANKAR SINGAPORE**

External Affairs Minister Dr S Jaishankar today termed China's claim on Arunachal Pradesh as ludicrous. He asserted that Arunachal Pradesh is part of India and not because some other country says it is part of India. Speaking at an event in Institute of South Asian Studies in Singapore, Dr Jaishankar said India has been clear and consistent on the matter. He said this is not a new issue and China has laid claims earlier also and has expanded its claims. On the rise of India and China, the External Affairs Minister said the challenge is to find a sustainable equilibrium between two rising powers who also happen to be neighbours and who have a history and population which sets them apart from rest of the world.

**(S/B DR JAISHANKAR take from around 58 mins 55 seconds byte in link https://x.com/DrSJaishankar/status/1771436265138774396?s=20)**

On Pakistan, Dr Jaishankar emphasised that India's mood right now is not to overlook terrorism. The External Affairs Minister said every country wants a stable neighbourhood and India has been unfortunate in this regard. He said it is a challenge to deal with a neighbour who does not hide the fact that they use terrorism as an instrument of statecraft.

**(S/B DR JAISHANKAR take from around 1 hour 1 minute 33 secs)**

Dr Jaishankar is on a three day visit to Singapore. He also interacted with leading Singaporean Corporate figures this afternoon. In a social media post, the Minister appreciated their positive feedback on the India growth story, based on investment experiences. He expressed confidence that their commitment to doing more business in India will further increase. **<><>Suparna/1900 hrs**

**S N DAS::KR TSP-I 23.03.2024**

**HYDERABAD-EARTH HOUR**

In Hyderabad, Earth Hour was observed tonight as lights of iconic monuments including Charminar, Golconda fort, Secretariat, Assembly and Cable Bridge were switched off for an hour. This earth hour was also observed in government offices and institutions throughout Telangana where electric bulbs were switched off for an hour's duration from 8.30 pm. Earth Hour is an annual initiative by the World Wide Fund for Nature (WWF) scheduled on this day. The occasion marks as a symbolic gesture to promote environmental preservation and sustainability. WWF appealed to people worldwide including individuals, communities and businesses to switch off non-essential lights and electrical appliances for the duration of one hour.

**<><>SURESH DHARMAPURI/HYDERABAD/MAIL/0050 HRS**

**S N DAS::KR TSP I 23.03.2024**

**HEALTH MINISTRY - HOSIPTAL FIRES**

Health Ministry has written to all states and union territories asking them to take urgent measures to prevent hospital fires during summer months. In a letter to the Chief Secretaries of all states and UTs, Health Secretary Apoorva Chandra said hospital fires become a more significant threat as temperatures escalate during the summer

months. Health Ministry requested the States and UTs to direct the State Health Departments and State Disaster Management Authorities to work in close collaboration to ensure that all accredited hospitals within their jurisdiction take immediate action to prevent hospital fires. It said hospitals must regularly inspect fire-fighting equipment such as fire extinguishers, hydrants and alarms. This includes checking the expiry dates of extinguishers, ensuring hydrants are accessible and have adequate water pressure, and that fire alarms are operational and audible throughout the facility.**<><>SUPARNA/2215 HRS**

**KGS SSP I**
**23.3.24**
**EVE INDIA BHUTAN**

Prime Minister Narendra Modi returned to Delhi this afternoon after concluding his two-day state visit to Bhutan. In a special gesture, King of Bhutan, Jigme Khesar Namgyel Wangchuck accompanied by Bhutan Prime Minister accorded a warm send off to Mr Modi at the airport.

In a social media post, Prime Minister Modi said he is honoured by the special gesture by the King of Bhutan. He termed his Butan visit as very special as he had the opportunity to meet the King and Butan Prime Minister Tshering Tobgay. He added that their talks will add even more vigour to the India-Bhutan friendship. He aslo expressed gratitude to have been conferred the Order of the Druk Gyalpo.
He also thanked the people of Bhutan for their warmth and hospitality, saying that India will always be a reliable friend and partner for Bhutan.

Earlier today, Mr Modi and Mr Tobgay inaugurated the Gyaltsuen Jetsun Pema Mother and Child Hospital, a state-of-the-art hospital in Thimphu, built with the assistance of the Government of India. The development of the 150 - bedded Gyaltsuen Jetsun Pema Wangchuk Mother and Child Hospital has been supported by India in two phases. The Phase one of the Hospital was constructed at a cost of 22 Crore rupees and is operational since 2019. The construction of the second phase was taken up in 2019, as part of the 12th Five Year Plan at a cost of 119 Crore rupees and is completed now. The newly constructed Hospital would add value to the quality of mother and child health services in Bhutan.
<><>Suparna/1609 hrs

**BJP**

The Central Election Committee meeting of BJP was held yesterday at the party headquarters in New Delhi to give its nod to candidates for the Lok Sabha polls.

Prime Minister Narendra Modi, BJP National President JP Nadda, Union Ministers Amit Shah and Rajnath Singh, Uttar Pradesh Chief Minister Yogi Adityanath among others attended the meeting along with members of the committee and office bearers from states. The Committee deliberated on names of the candidates for over three hours.

<><><>

**CONGRESS:**

Congress has fielded its UP unit chief Ajay Rai against Prime Minister Narendra Modi from Varanasi Lok Sabha seat. Senior Congress leader Digvijaya Singh will contest from Rajgarh Lok Sabha seat in Madhya Pradesh. The party yesterday released another list of 45 candidates for the ensuing Lok Sabha polls.  MP Danish Ali will be the Congress candidate from Amroha seat in UP while Karti Chidambaram will fight from Sivaganga seat and Manickam Tagore from Virudhnagar Parliamentary constituency in Tamil Nadu. The Congress has left Rajasthan’s Nagaur Lok Sabha seat for Hanuman Beniwal's Rashtriya Loktantrik Party. Congress has also released the first list of 18 candidates for the upcoming Sikkim Assembly poles.